ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం 09 | ఫిబ్రవరి, 2026 | పేజీలు :06

## గజ్వేల్ మున్సిపల్ అభివృద్ధికి నిధులు



వివరాలు మెయిన్‌లో...


# ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా



మాచర్ల స్వరూప


**ప్రజాపక్షం/జనగామ :**ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తానని 16వ వార్డు అభ్యర్థి మాచర్ల స్వరూప ప్రజల్ని అభ్యర్థించారు. జనగామ మున్సిపాల్టీలో 16వ వార్డు నుండి కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్న స్వరూప ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వయించారు. తాను ప్రజా, దేశ సేవలో ముందుకు నడిచిన కల్నర్ మాచర్ల బిక్షపతి సతీమనిని అని, దేశ రక్షణ, ప్రజా రక్షణ, ప్రజా సమస్యలు ఏంటో తనకు తెలుసునన్నారు. ప్రజలు బాగుంటేనే దేశం బాగుంటుందని, ప్రజలు బాగుండాలంటే వార్డుల్లో డ్రైనేజీ సమస్య ఉండరాదని, రోడ్లు శుభ్రంగా ఉండడంతో పాటు ప్రతి ఇంటిలోని పిల్లల్ని ప్రయోజకులుగా చేయడం, విజ్ఞానవంతులగా తీర్చి దిద్దడం కోసం ఉన్నత చదువులు చదివించాల్సిన అవసరం ఉందన్నారు. చదువు విజ్ఞానాన్ని ఇస్తుందని, అది సమాజ మార్పుతో పాటు కుటుంబాన్ని ఉన్నతంగా ఉంచుతుందన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానంతో ముందుకు నడిస్తే తమ కుటుంబతో పాటు మనం నివాసం ఉండే ప్రాతం, జిల్లా, దేశం బాగుంటుందన్నారు. తాను రాజకీయాల్లోకి రావడానికి ప్రధాన కారణం ప్రత్యక్షంగా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యమేనని, దేశ సేవ చేసిన ఉద్యోగి భార్యగా ప్రజా సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించడం, వార్డుల్లోని ప్రజల్ని విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దడం, ధైర్య సహాసాలు చేర్పించడం కోసమే అన్నారు. అనేక మంది వచ్చి పోతుంటారని, వారు తమకే ఏం చెప్పరు, డబ్బులు ఇస్తాం ఓటు వేయండని చెప్పి ఐదేండ్లు ప్రజలకు దూరంగా ఉంటారన్నారు. తన భర్త ఒక డాక్టర్‌గా నిత్యం ప్రజల్లో ఉంటారని, తాను సైతం నిత్యం ప్రజా సమస్యలపై దృష్టి పెడతానన్నారు. అందుకే తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

## పార్టీలకు మధ్యంతర పరీక్ష




తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు ప్రధాన పార్టీలకు మధ్యంతర పరీక్షగా మా రాయి. అసెంబ్లీ సెగ్మెంట్లలో పట్టు నిలుపుకునేందుకు కా ంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపినేతలు తీవ్రంగా శ్రమిస్తున్నా రు.ఇక వామపక్ష పార్టీలు తమకు బలమున్న స్థానాలలో గెలుపుకోసం శ్రమిస్తున్నారు

వివరాలు మెయిన్‌లో...



## శ్రీధర్ గుప్తను గెలిపించాలని నర్సాపూర్ పట్టణంలో భారీ ర్యాలీ

**ప్రజాపక్షం/నర్సాపూర్:**నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు కాంగ్రెస్ బలపరిచిన కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి పైడి శ్రీధర్ గుప్త కు 9వ వార్డులో రోజురోజుకు ప్రజల ఆదరణ పెరుగుతుంది. ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని చైతన్యపురి కాలనీ నుంచి ప్రజలు భారీ ర్యాలీగా బయలుదేరి శ్రీధర్ గుప్తా కు మద్దతుగా 9వ వార్డులో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, పిఎసిఎస్ శివంపేట మాజీ చైర్మన్ వెంకట్రామిరెడ్డిలు మాట్లాడుతూ, 9వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి శ్రీధర్ గుప్తను ప్రజలు ఆశీర్వదించి కౌన్సిలర్ గా గెలిపించాలని అన్నారు.

శ్రీధర్ గుప్తను ప్రజలు కౌన్సిలర్ గా గెలిపిస్తే తొమ్మిదో వార్డు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట మాజీ జెడ్పిటిసి కమలా ఫుల్ సింగ్, నాయకులు అశోక్ ప్రజలు పాల్గొన్నారు.

## తొర్రూరు పట్టణాభివృద్ధికి కృషి



తొర్రూరు పట్టణం అన్ని రంగాల్లో ముందుండాలంటే కాంగ్రెస్ పార్టీ, సిపిఐ పార్టీతోనే సాధ్యమని ఆ దిశగా అభివృద్ధి కోసం ప్రతీ ఒక్కరూ రాజకీయాలకతీతంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా పట్టణ కేంద్రంలోని లయన్స్ క్లబ్‌లో సిపిఐ అనుబంధ సంఘ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

వివరాలు మెయిన్‌లో...

## గోల్డ్ మెడల్ సాధించిన విద్యాకుసుమాలు

ప్రజాపక్షం /వేలేరు :వేలేరు మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఆదివారం నర్సంపేటలో జరిగిన ఆల్ ఇండియా కరాటే చాంపియన్ షిప్ 2026 పోటీలలో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించారని సోడశపల్లి గ్రామానికి చెందిన కరాటే మాస్టర్ కొయ్యడ సందీప్ తెలిపారు.ఈసందర్భంగా సందీప్ మాట్లాడుతూ మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు సబర్మతి పాఠశాలకు చెందిన రుద్రోజు విద్యధరణి 3వతరగతి,ప్రభుత్వ పాఠశాలకు చెందిన సుధేష్ణ 6వ తరగతి,సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాలకు చెందిన విక్రమం 7వ తరగతి,ప్రభుత్వ పాఠశాలలకు చెందిన హర్షిత్ 8వ తరగతి,రిషి 9వ తరగతి విద్యార్థులు గోల్డ్,సిల్వర్,సాధించడం హర్షించదగ్గవిషయంగా భావిస్తున్నాని ఇంకా అనేక మంది విద్యార్థుల తల్లి దండ్రులు తమ చిన్నారుల ఆత్మ రక్షణకోసం కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్ పోటీలలో పాల్గొనే విధంగా చూడాలని కోరారు.

## వర్ధన్నపేట ఎన్నికల ప్రచారంలోఇనగాల

ప్రజాపక్షం/వర్ధన్నపేట : మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వర్ధన్నపేటలో మున్సిపల్ ఎన్నికల కోఆర్డినేటర్గా నియమితులైన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఈ నెల 11 జరిగే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తు మీద వేసి మన అభ్యర్థులందరినీ మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని వర్ధన్నపేట పట్టణ ప్రజలను కోరారు.ప్రజాప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ల లోనే ముఖ్యమంత్రి రేవంత్ నేతృత్వంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందని, ఇప్పటికే మున్సిపాలిటీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు వేసుకున్నామని,మౌలిక సదుపాయాలు కల్పించుకున్నామన్నారు. అందరం కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని పుర పోరులో గెలిపించి స్థానిక సమస్యలను పరిష్కరించుకుందామని తెలపడం జరిగింది. అరులైన పేదలందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత తీసుకుంటామని, రెండవ విడత ఏప్రిల్ లో ప్రారంభం అవుతుందని అన్నారు. రాష్ట్రంలో ఇంకా మూడు విడతలు అర్హులైన ఆడబిడ్డలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ప్రచార రథాలు ప్రారంభం

ప్రజాపక్షం/పాలకుర్తి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీసోమేశ్వర లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో ఈనెల 14 నుంచి 18 వరకు జరిగే మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాల ప్రచార రథాలను ఆదివారం దేవస్థానం ఆవరణలో ఆలయ ఈవో లక్ష్మి ప్రసన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రచార రథాల ద్వారా ఉమ్మడి వరంగల్, నల్గొండ జిల్లాలో మహాశివరాత్రి జాతర ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.ఆలయ సూపరిండెంట్ వెంకటయ్య, ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, అర్చకులు డీవీఆర్ శర్మ, దేవగిరి అనిల్కుమార్, నాగరాజు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# నెక్కొండలో ముదిరాజ్ ఐక్యతకు నిదర్శనం

### గెలిచిన వార్డు సభ్యులకు ఘన సన్మానం



ప్రజాపక్షం/నెక్కొండ:నెక్కొండ మండల కేంద్రంలోని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల జరిగిన నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికలలో వార్డు సభ్యులుగా గెలుపొందిన ముద్రబోయిన శ్రీకాంత్, యాట శ్రావణి వినీత్, మౌటం మౌనిక కృష్ణంరాజు, చొప్పరి జ్యోతి శ్రీకాంత్లను ఘనంగా తరుపున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షులు తోట సాంబయ్యతో పాటు కుల పెద్దలు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సొసైటీ కోశాధికారి సంకినేని రాజు, జంగం స్వామి, దుర్గాల కనకయ్య, యాట ఉప్పలయ్య, చొప్పరి సూరయ్య, దుండి రాజు, దుండి మల్లయ్య, దుండి రాజేందర్, దుండి రణధీర్, చొప్పరి దూదయ్య, పెండ్యాల రాజశేఖర్, యాట నరేష్, చొప్పరి రాజకుమార్, దుండి నిరంజన్, తదితరులు పాల్గొని నూతన ప్రజా ప్రతినిధులను అభినందించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీలో ఉన్నా ఏ స్థాయిలో ఉన్నా మన కమ్యూనిటీని మరవకూడదని, పదవులు శాశ్వతం కాదని, ప్రజల సేవ అసలు లక్ష్యం కావాలని హితవు పలికారు. ముదిరాజ్ కమ్యూనిటీ అభివృద్ధికి, బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ సన్మాన కార్యక్రమం ముదిరాజ్ సమాజ ఐక్యతకు, ప్రజా సేవ పట్ల కమ్యూనిటీ తీసుకుంటున్న బాధ్యతకు స్పష్టమైన నిదర్శనంగా నిలిచిందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

## బిఆర్ఎస్ ఏం చేసిందని ఓటెయ్యాలి:ఈటెల



ప్రజాపక్షం/జనగామ:బిఆర్ఎస్ ఐదేండ్లు అధికారంలో ఉండి ఏం చేసింది, ఇప్పుడు ఏం చేస్తుందని ఆ పార్టీకి ఓటు వేయాలని మల్కాజిగిరి ఎంపి, బిజెపి జాతీయ నాయకులు ఈటెల రాజేందర్ ప్రశ్నించారు. ఆదివారం బిజెపి అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వయించారు. జనగామ పట్టణంలోని సంజయ్నగర్, అలేబ్ అడ్డాలో జరిగిన కార్నర్ మీటింగ్లలో ఆయన మాట్లాడారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రజలకు ఏం చేయలేదన్నారు. తెలంగాణ సొమ్ము దోచుకొని దాచుకున్నారే తప్ప ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఏం చేస్తానని ఓట్లు అడుగుతున్నాడని ప్రశ్నించారు. విద్యా, వైద్యం అంటు గొప్పలు చెప్పడం, ప్రజల్ని మోసపూరిత వాగ్దానాలతో డైవర్ట్ చేయడం సరియైంది కాదన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, ఒక్కరికి పింఛన్ పెంచలేదన్నారు. మహిళలకు రెండు వేల ఐదు వందలు ఇస్తామనా ఇచ్చారా అంటు ప్రశ్నించారు. ఆ పార్టీ మాటలు నమ్మొద్దని, వార్డులు అభివృద్ధి చెందాలంటే బిజెపికి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఆరుట్ల దశమంత్రెడ్డి, జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్, నాయకులు ఊడుల రమేష్, కెవిఎల్ఎన్ రెడ్డి, కొంతం శ్రీనివాస్, మాచర్ల స్వరూపతో పాటు పలువురు నాయకులు, బిజెపి అభ్యర్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని కాంక్షిస్తే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి

### పల్లా రాజేశ్వర్రెడ్డి

ప్రజాపక్షం/జనగామ:అభివృద్ధిని కాంక్షించే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి జనగామ పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం జనగామ పట్టణంలోని మూడు, ఏడు, 28,30 వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధియే లక్ష్యంగా బిఆర్ఎస్ పనిచేస్తుందన్నారు. కొన్ని పార్టీ నాయకులు అవాక్కులు, చెవాక్కులు చేస్తున్నారని, వారి మాటలు నిజం కాదన్నారు. వాస్తవాల ఆధారంగా మాట్లాడాలన్నారు. బిఆర్ఎస్ పాలనంలో తెలంగాణ ఎలా ఉందో, కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఎలా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేని దద్దమ్మ ప్రభుత్వం అధికారంలో ఉందన్నారు. మహిళలకు ఇస్తామన్న 2500 రూపాయలు, పింఛన్లు పెంపు ఏదని ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసమ్యలు పరిష్కరిస్తున్నారని, బిఆర్ఎస్ కౌన్సిలర్లు సైతం అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తారన్నారు. విద్యా, వైద్యం తన ముఖ్య లక్ష్యమని, తన కళాశాలలో జనగామ విద్యార్థులకు రాయితీ ఇవ్వడంతో పాటు తన హాస్పటల్ నీలిమాలో ఉచిత వైద్యం అందించడం జరుగుతుందన్నారు. గతంలో ఎవరైనా ఇలాంటివి చేశారా..ఇప్పుడు చేస్తున్నారా అని ప్రశ్నించారు. జనగామ మున్సిపాల్టీలో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని, ప్రజలు ఆశీర్వదించి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## ఆర్టిసి బస్టాండ్లో ప్రయివేట్ పాఠశాల బస్సుల హడావుడి

ప్రజాపక్షం/నెక్కొండ:వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆర్టిసి బస్టాండ్ ఆవరణలో నర్సంపేట పట్టణానికి చెందిన ఒక ప్రయివేట్ పాఠశాల బస్సు యథేచ్చగా తిరుగుతున్న దృశ్యం అందోళన కలిగిస్తోంది. ఆర్టిసి బస్టాండ్ పరిధిలోని ప్రయివేట్ వాహనాలు ప్రవేశించరాదన్న నిబంధన రాష్ట్రవ్యాప్తంగా అందరికి తెలిసిన విషయమే. అయినా ఇక్కడ బస్టాండ్ ఆవరణలోని బస్సును రివర్స్ చేయడం, తిప్పకోవడం పాఠశాల విద్యార్థులను దించడం ఎక్కించుకోవడం జరగడం గమనార్హం. ఇదంతా జరుగుతున్నా ఆర్టిసి అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారా? లేక పరిస్థితి వారి దృష్టికి రాలేదా? అన్న సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ఆస్తులు పరిరక్షణ బాధ్యత వహించాల్సిన అధికారులు మౌనం వహిస్తే, ప్రయివేట్ పాఠశాల యజమాన్యాలకు అతి సాధారమైపోతుందన్న ఆవేదన వ్యక్తమవుతుంది. ఇప్పటికైనా ఆర్టిసి అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## నేడు నీటి సరఫరా బంద్

ప్రజాపక్షం/ఖిలా వరంగల్:బల్దియా ప్రధాన కార్యాలయం ముందు ప్రధాన పైపులైన్ లీకేజి మరమ్మత్తుల పనులు కొనసాగుతున్న దృష్ట్యా సోమవారం నగర పరిధిలోని పలు ప్రాంతాల్లో నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు బల్దియా ఇన్చార్జి ఎస్ఈ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన పైప్లైన్కు లీకేజి మరమ్మత్తు పనులు కొనసాగుతున్న నేపథ్యంలో నగర పరిధిలోని రంగంపేట, రాజీవ్ కాలనీ, పోతన నగర్, కాపువాడ, చెరబండ, రాజు నగర్, దుర్గాదేవి కాలనీ, గాయత్రీ కాలనీ, విశాల్ మార్ట్, అభయాంజనేయ స్వామి టెంపుల్ ఏరియా, ప్రకృతి చికిత్సాలయం, ద్వారక నగర్, మట్టెవాడ కంటి ఆసుపత్రి, ఎన్టీఆర్ నగర్, ఆటో నగర్, ఎంజిఎం, హంటర్ రోడ్డు, కెఎంసి, పోచమ్మమైదాన్, తదితర ప్రాంతాల్లో నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఆయా ప్రాంత ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి బల్దియాకు సహకరించాలని ఇన్చార్జి ఎస్ఈ కోరారు.

## సిఐటియూ ఆధ్వర్యంలో సమ్మె కరపత్రం పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/ఖిలా వరంగల్:ఫిబ్రవరి 12వ తేదీన జరగబోయే దేశ వ్యాప్తంగా సమ్మెకు సంబంధించిన సమ్మె కరపత్రం మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, రూ.26వేల కనీస వేతనం ఇవ్వాలని, ఔట్సోర్సింగ్ రద్దు చేసి పర్మినెంట్ చేయాలని, దహన సంస్కారాలకు రూ.30వేల ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

ప్రజాపక్షం/దేవరుప్పల: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో దేవరుప్పల సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ సహకారంతో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు సాక్షి దినపత్రిక ఆధ్వర్యంలో రూపొందించిన గణితం, ఫిజికల్ సైన్స్ మెటీరియల్స్ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుకన్య, మండల సాక్షి దినపత్రిక పాత్రికేయుడు లక్ష్మి పతి, ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఖర్చుల లెక్కలు ఇవ్వని 25 మందికి అనర్హత ముప్పు?

ప్రజాపక్షం/నెక్కొండ:రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలను బేఖాతరు చేస్తే మూడు సంవత్సరాలు ఎలాంటి ఎన్నికలలో పోటీ చేయకుండా రాజకీయ భవిష్యత్తే ప్రమాదంలో పడే పరిస్థితి నెక్కొండ మండలంలో కనిపిస్తోంది. గ్రామస్థాయిలో సర్పంచ్, వార్డు మెంబర్గా పోటీ చేసిన ప్రతి అభ్యర్థి తన ఎన్నికల ఖర్చుల వివరాలను తప్పనిసరిగా సంబంధిత జిల్లా ఆడిటర్ అధికారులకు సమర్పించాలన్న ఆదేశాలు ఉన్నప్పటికి, వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో ఇప్పటికి 25 మంది సర్పంచ్గా పోటీ చేసి గెలుపొదిన ఓడిపోయిన అభ్యర్థులు ఈ బాధ్యతను నిర్వర్తించలేదు. అయితే ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుతం సర్పంచ్గా పోటీ చేసిన అభ్యర్థులు మాత్రమే వారి ఖర్చుల వివరాలు ఇవ్వాలని వార్డు మెంబర్గా పోటీ చేసినా అభ్యర్థుల ఖర్చుల వివరాలు తెలుపమని ఎన్నికల సంఘం కానీ ప్రభుత్వం కానీ మాకు ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదని జిల్లా అధికారులు చెబుతున్నారు. నెక్కొండ మండలంలో మొత్తం 101 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీ చేయగా 39 మంది గెలుపొందారు. వీరిలో 76 మంది ఇప్పటికే జిల్లా ఆడిటర్ అధికారి సునైనా చౌహాన్కు ఖర్చుల వివరాలు సమర్పించారని జిల్లా ఆడిటర్ కార్యాలయ అధికారి శాంతికుమార్ తెలిపారు. అయితే 39 గ్రామ పంచాయతీలకు సంబంధించిన 25మంది అభ్యర్థులు మాత్రం నేటికి లెక్కలు ఇవ్వకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు.

ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఓడిపోయిన కొందరు అభ్యర్థులు రాబోయే ఎంపిటిసి, సహకార సంఘం ఎన్నికలలో మరల పోటీ చేసి సానుభూతి పొందాలని భావిస్తున్న నేపథ్యంలో ఈ 25 మందిలో ఎవరైనా వారు నిబంధనల ప్రకారం పోటీకి అనర్హులు అయ్యే ప్రమాదం స్పష్టం కనిపిస్తోంది. చివరి అవకాశం ఉన్నప్పుడే ఖర్చుల వివరాలు సమర్పించకపోతే రాజకీయ ఆశలపై తనకు తాను నీళ్లు చల్లుకున్నట్లే అవుతుంది. ఈ అంశాన్ని అన్ని రాజకీయ పార్టీల నేతలు అభ్యర్థులు సీరియస్గా గమనించాల్సిన అవసరం ఉంది. ఎన్నికలు ప్రజాస్వామ్య పండగ అయితే, నిబంధనలు పాటించడమే దానికి పునాది.

## పడమటి కేశవాపూర్‌లో రూ.2లక్షల ఉచిత బీమా పంపిణీ

ప్రజాపక్షం/బచ్చన్నపేట: పడమటి కేశ్వాపూర్ గ్రామంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ, గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉచిత ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పించి పడమటి కేశ్వాపూర్ సర్పంచ్ ఎర్రోల్ల విజయ తన ఉదారతను చాటుకున్నారు. ఎర్ర గుంట్ల, జేయాల గ్రామాలలోని 18 నుండి 59 ఏళ్ల వయస్సు గల ప్రతి వ్యక్తికి రూ.2లక్షలు విలువైన ఉచిత ప్రమాద భీమాను ఆమె తన సొంత ఖర్చులతో చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భీమా పత్రాలను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాడెం నరేందర్, వార్డు సభ్యులు మంజుల, రాజు, బీఆర్ఎస్ నాయకులు మహ దేవ్, గోపాల్, బాల కిషన్, భాస్కర్‌రెడ్డి, కన కయ్య, బాలకిషన్, యాదగిరి, భాస్కర్, చందు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజ్ఞాపూర్ 6వ వార్డులో కాంగ్రెస్ ముమ్మర ప్రచారం

ప్రజాపక్షం / గజ్వేల్:గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సి పాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 6వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి గాడిపల్లి నవ్యశ్రీ ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. వార్డులోని ప్రతి గడపకూ వెళ్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసు కుంటూ, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించా ల్సిందిగా అభ్యర్థించారు. ఈ సందర్భంగా గాడి పల్లి నవ్యశ్రీ మాట్లాడుతూ తనపై నమ్మకంతో వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించిన సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని, నిస్వార్థంగా, నిజాయితీగా సేవలందించే అభ్యర్థులకు మద్దతు ఇవ్వడం బా ధ్యతగా గుర్తించాలని వివరించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాడిపల్లి శ్రీ నివాస్,వార్డుఇన్‌చార్జ్ సుఖేందర్ రెడ్డి, దా చారం సర్పంచ్ చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నా రు.

## పూర్వ విద్యార్థులు రూ.1.20లక్షల విరాళం

ప్రజాపక్షం/పాలకుర్తి: మండలంలోని గూడూ రు ఉన్నత పాఠశాలలో 199697 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన సం దర్భంగా రాంరెడ్డి రాధికల సౌజన్యంతో పాఠశా లకు రూ.1.20లక్షల విరాళంతో విద్యార్థులకు 25 డెస్క్ బెంచీలను తయారు చేయించి ఆదివా రం గ్రామ సర్పంచ్ మాచర్ల స్వరూప పుల్లయ్య ఉపాధ్యాయుల సమక్షంలో అందజేశారు.

## డ్రిప్ పైప్‌లు, సోలార్ కంచె మిషన్ దగ్ధం

ప్రజాపక్షం/బచ్చన్నపేట: ప్రమాదశాత్తు గడ్డివా ముతోపాటు డ్రిప్ పైప్‌లు, సోలార్ పెంచింగ్ మిషన్ దగ్ధమైన ఘటన బచ్చన్నపేట మండలం లోని లింగంపల్లిలోని పుల్లగూడ వ్యవసాయ బావి వద్ద చోటు చేసుకుంది. లింగంపల్లి గ్రామా నికి చెందిన దొడ్డిలో పశువుల కోసం గడ్డిని నిల్వ చేశాడు. శనివారం ప్రమాదశాత్తు గడ్డివాము లకు మంటలు అంటుకున్నాయి. దాదాపు రూ.లక్ష ఆస్తినష్టం జరిగినట్లు బాధితుడు మేడ బోయిన కార్తీక్ వాపోయాడు.

## వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ 70 ఏళ్ల వేడుకలు

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : వరంగల్ ప్రభుత్వ పాలిటె క్నిక్ కళాశాల స్థాపనకు 70 ఏళ్లు పూర్తవుతున్న సంద ర్భంగా, పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 70వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించను న్నట్లు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఇ.వి. శ్రీని వాస్ రావు తెలిపారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని 2026 మార్చి 29వ తేదీ (ఆదివారం) న వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళా శాల ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడిం చారు.ఈమేరకు ఆదివారం రోజున కళాశాల ప్రాంగ ణంలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి, 70 ఏళ్ల వేడుకల నిర్వహణ, కార్యక్రమ రూపకల్పన, పూర్వ విద్యార్థుల భాగ స్వామ్యం తదితర అంశాలపై సభ్యులందరూ విస్తృ తంగా చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళా శాల రాష్ట్రానికి, దేశానికి అనేక మంది నిపుణులు, ఇంజి నీర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులను అందించిన గౌర వప్రదమైన విద్యాసంస్థగా గుర్తింపు పొందిందని అన్నారు. 70 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ కళాశాల అభివృ ద్ధికి పూర్వ విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొ న్నారు.రాబోయే 70వ వార్షికోత్సవ వేడుకలు విజయ వంతంగా నిర్వహించడానికి, అలాగే కళాశాల మౌలిక



సదుపాయాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులందరూ విరి విగా విరాళాలు అందించి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.70 ఏళ్ల వేడుకలు కేవలం ఉత్సవంగా మాత్రమే కాకుండా, పూర్వ విద్యార్థుల మధ్య అనుబం ధాన్ని మరింత బలోపేతం చేసే వేదికగా నిలవాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రగతికి ప్రిన్సిపాల్ చేస్తున్న సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి మేకల అక్షయ్ కుమార్‌తో పాటు పూర్వ విద్యార్థులు ఎల్లయ్య, ఉమేందర్, శ్రీనివాసులు, బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి, ఇమ్మడి శ్రీనివాస్ రావు, ధర్మ శ్రీనివాస్ రెడ్డి, ఎం.మహేందర్, భిక్షపతి, రవి, వేణు, కుమార్, శ్రీకాంత్, రమేష్, కుమా రస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జం పాపారావును భారీ మెజార్టీతో గెలిపించాలి

### ప్రజలను కోరిన ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



ప్రజాపక్షం/వర్ధన్నపేట : వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ 1వ వార్డు పరి ధిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బెజ్జం పాపారావును గెలుపు లక్ష్యంగా వర్ధ న్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కెఆర్ నాగరాజు విస్తృ తంగా ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ముందుగా ఎమ్మెల్యే నాగ రాజు సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఆయనను శాలువాతో సత్కరించి ఆశీర్వచనం అందించారు.అనం తరం 1వ వార్డు పరిధిలోని ప్రతి వీధి, ప్రతి గడపను సందర్శిస్తూ ఎమ్మెల్యే నాగరాజు గారు ఓటర్లతో నేరుగా మమేకమై కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమాన్నే ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తుందని తెలిపారు. అధికారంలోకి వచ్చి నప్పటి నుంచి ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పేదలు, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు.వర్ధన్నపేట మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవడం ఎంతో అవసరమని స్పష్టం చేశారు. అలాగే 1వ వార్డు పరిధిలో త్రాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదు పాయాల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను తమ దృష్టికి తీసుకువ చ్చిన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరి ష్కారం చూపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఇంటింటి ప్రచారాన్ని విజయవంతం చేశారు. చివరగా కాంగ్రెస్ పార్టీ గుర్తైన చేతి గుర్తుకు ఓటు వేసి 1వ వార్డు అభ్యర్థి బెజ్జం పాపారావును భారీ మెజార్టీతో గెలిపించా లని ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, ఇంచార్జీలు, స్థానిక నాయకులు కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తునపాల్గొన్నారు.

## కేరళ బృందం రామప్ప గుడి సందర్శన




ప్రజాపక్షం/వెంకటాపూర్ : యువజన వ్యవహారాల శాఖ కేంద్ర ప్రభుత్వం, మేరా యువభారత్ విభాగం వరం గల్ ఆధ్వర్యంలో హన్మ కొండ బాలసముద్రంలోని యూత్ హాస్టల్లో ఐదు రోజుల పాటు ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం జరుగు తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా కేరళ నుండి వచ్చిన 37 మంది యువతి యువకులు ప్రసిద్ధిగాంచిన రామప్ప గుడిని సందర్శించారు. ప్రపంచ వారసత్వ సంపదలో చోటు దక్కించుకున్న రామప్ప దేవాలయ శిల్పాలను చూసి తరించిపోయారు. అద్భుత నమూనా శైలిని, శిల్పాల చారిత్రక ప్రాశస్త్యాన్ని, గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రపంచ వారసత్వ సంపదను రక్షించు కోవలసిన బాధ్యత అందరిపై ఉందని పిలుపునిచ్చారు. అనంతరం లక్నవరం సరస్సును సందర్శించి, ప్రకృతి సిద్ధంగా ఏర్పడ్డ లక్నవరం సరస్సు గొప్ప అద్భుతం అని, అక్కడ ఏర్పాట్లను చూసి తామంతా కేరళలో ఉన్నట్లు గానే భావించామని చెప్పారు. ఇది ఒక మరిచిపోలేని జ్ఞాపకంగా మా జీవితంలో నిలిచిపోతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేరా యువభారత్ వరంగల్ సూప రింటెండెంట్ బానోత్ దేవిలాల్ మేరా యువ భారత్ వాలం టీర్ వెల్లంద సురేష్ మరియు విజయ్ యువతి యువ కులు పాల్గొన్నారు.

## వార్డు అభ్యర్థి గెలుపు కోసం రాజేందర్ ఇంటింటి ప్రచారం

ప్రజాపక్ష/ తొర్రూరు : ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త బొమ్మ నబోయి రాజేందర్ ఆధ్వర్యంలో తొర్రూరు మున్సిపాలిటి పరిధిలోని 15వ వార్డు అభ్యర్థిని బొమ్మనబోయిన సుజాత వెంకన్న గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 15వ వార్డులోని ఇంటిం టికి తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకా లను ప్రజలకు వివరిస్తూ ముమ్మురంగా ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రాజేందర్ వార్డు అభ్యర్థిని సుజాత వెంకన్నతో కలిసి మాట్లాడుతూ అధికార పార్టీని గెలిపిస్తే అన్ని విధాల వార్డు అభివృద్ధి జరుగుతుందని అన్నారు. వార్డులో నెలకొన్న సమస్యలైన డ్రైనేజీతో పాటు రోడ్ల సమస్యలు, తాగునీరు, వీధి దీపాలు, విద్యుత్ స్తంభాల ఏర్పాటుతో పాటు నిరుపేదలైన వారికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చేం దుకు కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ మేకల కుమార్, బానోతు విద్యాసాగర్, వెంకటేశ్వర్లు, రమేష్, వల్లపు యాకయ్య, ఎర్రం రాజు, ఏనుగంటి శేఖర్, మందపురి శ్రీధర్, అజ్మీరా రమేశ్, బానోతు వీరన్న, బానోతు సోమన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పుష్పాలంకరణ వేడుకలో బిఆర్ఎస్ నాయకులు

ప్రజాపక్షం/మంగపేట:మండలంలో నర్సింసాగర్ గ్రామానికి చెందిన మంగపేట మండల రైతు సేవ సహకార సంఘం వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్ సహోదరుడు కాడబోయిన రవీందర్ మమత దంపతుల కుమార్తెలు అక్షయ వినీతల పుష్పాలంకరణ వేడుక చెల్పూరు గ్రామం భూపాలపల్లి జిల్లా ఇంజనీరింగ్ గణేష్ మండ పంలో జరగగా ఈ వేడుకకు రైతు సేవ సహకార సంఘం చైర్మన్ తోట రమేష్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్ర మంలో కాడబోయిన నరేందర్, సొసైటీ డైరెక్టర్ సిద్దంశెట్టి లక్ష్మణ రావు, మల్లూరు దేవస్థాన ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పూజారి శ్రీని వాస్, బిఆర్ఎస్ పార్టీ నర్సింసాగర్, గ్రామ కమిటీ అధ్యక్షులు ఉదు గుల శ్రీనివాస్, తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు ఎగ్గడి అర్జున్, మండల యూత్ నాయకులు గౌని రమేష్ పాల్గొన్నారు.

## దశదిన కర్మకు హాజరైన కాంగ్రెస్ నాయకులు

ప్రజాపక్షం/మంగపేట:మండలంలో స్థానిక ఎస్ఐ టీవిఆర్ సూరి మరదలు కావ్య ఇటీవల కాలంలో మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలో హార్ట్ ఎటాక్ తో మృతి చెందాగా ఆదివారం తొర్రూర్ మండలం మడిపల్లి గ్రామంలో దశదిన కర్మకు మండల కాంగ్రెస్ నాయకులు హాజరై కావ్య చిత్ర పటానికి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేం దర్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు వల్లెపల్లి శివప్రసాద్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు, బీసీ సెల్ మండల అధ్య క్షులు ముత్తినేని ఆదినారాయణ, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య, పెద్ది నర్సింహారావు, జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకృష్ణ, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, పూజారి సమ్మయ్య, మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, రంజిత్, భూతం పవన్ పాల్గొన్నారు.

## బెస్ట్ వెడ్డింగ్ ఫోటోగ్రాఫర్‌గా పంతకాని రాజు

ప్రజాపక్షం/మహదేవపూర్;బెస్ట్ వెడ్డింగ్ ఫోటో గ్రాఫర్ ఆఫ్ ది ఇయర్ 2025 అవార్డును పంతకాని రాజు ఎంపికయ్యారు.ఆది వారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఫోటోగ్రఫీ అవార్డుల ప్రధానో త్సవంలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఫోటోగ్రఫీ సొసైటీ చైర్మెన్ సివి సత్యనారాయణ,ఫిల్మ్ చాంబర్ చైర్మెన్ తమ్మిరెడ్డి భరద్వాజ,సిగ్మా అకాడమీ చైర్మెన్ జనార్ధన్,ఇండియన్ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ నిర్వాహ కుడుఅభిమన్యు రెడ్డి,జీవీఎయా ప్రిన్సిపల్ ఇప్పలపల్లి రమేష్ చేతుల మీదుగా ఇండియన్ బెస్ట్ వెడ్డింగ్ అవార్డును అందుకు న్నారు.మండలకేంద్రానికి చెందిన రాజు అంతర్జాతీయ ఫోటోగ్రఫీ గ్రాండ్ మాస్టర్,ప్రఖ్యాత ఫోటో ఆర్టిస్ట్,సిగ్మా ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకుడు ఎంసి శేఖర్ నిర్వహించిన ఇండి యన్ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ ఫెస్టివల్ 2026 ఫోటో కాంటెస్ట్‌లో వివాహ వేడుకల ఆనందాన్ని తెలియజేసే నూతన వధూవరుల తలంబ్రాలు ఛాయా చిత్రానికి ఉత్తమ అవార్డు గా అందుకున్నారు.ఈ సంద ర్భంగా గ్రామస్థులు రాజుకు అభినందనలు తెలిపారు.

# 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

హనుమకొండ జిల్లా సిఐటియు కోశాధికారి బొట్ల చక్రపాణి



ప్రజాపక్షం/పరకాల: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మి కులను యజమానులకు కట్టు బానిసల్లాగా మార్చే విధంగా రూపొందించిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని విబిజి రాంజీ బిల్లును విత్తన చట్టాన్ని విద్యుత్ సంస్కరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక ఉద్యోగ వర్గం పాల్గొని జయప్రదం చేయాలని హనుమకొండ జిల్లా సిఐటియు కోశాధికారి బొట్ల చక్రపాణి కోరారు. ఆదివారం హుజురాబాద్ రోడ్డు లోని పెట్రోల్ బంక్ నుండి న్యూ భాస్కర్ సిమెంట్ ఐరన్ షాప్ వరకు సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చక్రపాణి పాల్గొని మాట్లా డుతూకార్మికులు ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకు రావడం ఫలితంగా యూనియన్ పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు లేకుండా పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ చట్టం నుంచి 70 శాతం కార్మికులకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పర్మినెంట్ కార్మికుల బదులు ఫిక్స్ టర్మ్ ఎంప్లా యిమెంట్ తీసుకురావడం వల్ల కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. మోదీ ప్రభుత్వం కార్మిక రైతు వ్యవసాయ కూలీలకు నష్టం చేసే చర్యలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా సమ్మె జరుగుతుందని ఈ సమ్మెలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు బొచ్చు ఆదాం, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సారంగపాణి, నాయకులు కమల్ మోహన్, రాజమౌళి, సాంబయ్య, రమేష్, ఉపేందర్, రాజయ్య, కమలాకర్ రవి తో పాటు 50 మంది కార్మికులు పాల్గొన్నారు.

## తపస్ జిల్లా కోశాధికారిగా నర్సింలు

ప్రజాపక్షం/పాపన్నపేట:తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జిల్లా కోశాధికా రిగా మంగ నర్సింలు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఏడుపాయలలో జరిగిన జిల్లా సమా వేశంలో ఆయనను ఎన్నుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, తమపై నమ్మక ం ఉంచి జిల్లా బాధ్యత అప్పగించినందుకు రాష్ట్ర, జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలి పారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరిం చాలని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న డిఏ లను వెంటనే విడుదల చేయాలని, పిఆర్సి నివే దికను ప్రభుత్వం వెంటనే తెప్పించుకుని 45 ఫిట్మెంట్తో వేతన సవరణను చేయాలని కోరారు.

## పోచమ్మ తల్లికి చలి బోనాలు



ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట మండల కేంద్రంలో ఆదివారం మాలపోచమ్మ తల్లికి మాల కులస్తుల ఆధ్వర్యంలో బోనాలను సమ ర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, ప్రతి సంవత్సరం మాల కులస్తుల ఆధ్వర్యంలో మాల పోచమ్మ తల్లికి ధూప దీప నైవేద్యాలతో అమ్మవారికి బోనాలు సమర్పిస్తా మన్నారు. అమ్మవారి కృపతో ఈ సంవత్సరం కూడా వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడి పంటలు సుభిక్షంగా పండాలని వేడుకున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బండారి ఎల్లం, టంకరి ప్రశాంత్, మాల కుల సంఘ సభ్యులు మహిళలు తదిత రులు పాల్గొన్నారు.

## పేదల అభ్యున్నతికి...

నరేంద్ర మోడీ పథకాల చేయూత

ప్రజాపక్షం / గజ్వేల్:కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలు పేదల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్నట్లు గజ్వేల్ ఆరవ వార్డు బిజెపి అభ్యర్థి పేర్ల సిద్దే శ్వరి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించిన సంద ర్భంగా మాట్లాడారు. పట్టణాల అభివృద్ధికి వివిధ గ్రాంట్ల ద్వారా నిధులు కేంద్రం కేటా యిస్తుండగా, అమృత్, స్మార్ట్ సిటీ వంటి పథ కాల మంజూరికి గజ్వేల్ లో బిజెపి విజయం ఎంతో అవసరమని స్పష్టం చేశారు. ఇండ్ల నిర్మాణం తదితర అభివృద్ధి పనులు జరుగను న్నట్లు తెలిపారు. అంతేగాకుండా సబ్సిడీపై సోలార్ ప్రాజెక్టుల నిర్మాణం, వ్యవసాయ రంగానికి చేయూత, ఉద్యోగ కల్పన, ఆరోగ్య మరియు పెన్షన్, బాలికా విద్య తదితర వాటికి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు రైతులు, యువత, పేదల సాధికారత, మౌలిక సదుపా యాల కల్పన లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు.



# పరకాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం



ప్రజాపక్షం/పరకాల: పరకాల పురపాలక సంఘం అభి వృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కుడా చైర్మన్,డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అన్నారు.పరకాల 17వ వార్డు అభ్యర్థి బొచ్చు సుభద్ర, 20వ వార్డు అభ్యర్థి పాలకుర్తి శ్రీనివాస్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారంలో హనుమకొండ డీసీసీ అధ్యక్షులు, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొ న్నారు. పరకాల మున్సిపాలిటీలోని 17వ , 20వ వార్డు లలో ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మన వార్డు మన కాంగ్రెస్ అనే నినాదంతో పర్యటించి, స్థానిక ప్రజల కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకోవడం జరిగింది. ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పరకాలలో డ్రైనేజీ వ్యవస్థ అస్త వ్యస్తమైందని, రోడ్లు గుంతలమయంగా మారాయని, ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న డ్రైనేజీ పనులు, అసంపూర్తిగా ఉన్న రోడ్లు ఎవరి పాపమో మీ అందరికీ తెలుసు అని అన్నారు. ప్రజా ప్రభుత్వంతోనే ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమని ఈ సందర్భంగా ప్రజలకు వివరిం చారు. హస్తం గుర్తుకు ఓటు వేసి మన వార్డును అభివృద్ధి పథంలో నడిపించుకుందామని.. ప్రజా సమస్యలే అజెం డాగా.. వార్డుల అభివృద్ధి కోసం నడుం బిగిద్దామని.. మన వార్డును ఆదర్శ వార్డుగా మార్చుకుందామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న ఆరు గ్యారెంటీలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని.. ఇదే స్ఫూర్తితో పరకాల మున్సి పాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం అని భరోసా ఇచ్చారు. అభివృద్ధిని ఆహ్వానిద్దాం. కాంగ్రెస్ అభ్య ర్థులను గెలిపించి పరకాల భవిష్యత్తును మార్చుకుందాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యక ర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నేటి తరానికి ఆదర్శప్రాయురాలు భాష బోయిన కనకమ్మ

సిపిఐరాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి



ప్రజాపక్షం/ఎల్కతుర్తి : సమాజంలో అసమానతలు నిర్మూలించబడి దోపిడీ పీడన వివక్షతల నిర్మూలన జరిగి సమ సమాజం ఏర్పడాలని విప్లవోద్యమం కొన సాగుతున్న నేపథ్యంలో భాష బోయిన కన కమ్మ మరణం విప్లవోద్యమానికి తీరని లోటని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి తెలిపారు. శనివారం ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో భాష బోయిన కన కమ్మ భౌతిక కాయంపై ఎర్రగుడ్డ కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ కొడుకు బీరప్ప సాయుధ పోరాటంలో భూమి పంచాలని, కూలి పెంచాలని, ధరలు దించాలని దోపిడీ పీడన వివక్షతల నుండి ప్రజల్ని విముక్తి చేయాలని ప్రజా పోరాటాలలో పాల్గొన్నారని, కొడుకు బీరప్పతోపాటు తల్లి భాష బోయిన కనకమ్మను తీవ్ర రాజ్య నిర్బంధం ఎదుర్కొన్నటువంటి ధీరురాలు కనుకమ్మ అని తెలిపారు. తండ్రి భాష బోయిన బౌత్ మల్లయ్య కమ్యూనిస్టు కుటుంబంలో పుట్టిన కనకవ్వ కొడుకు చేస్తున్న ప్రజాపోరుకు ధైర్యాన్ని తోడునిచ్చిందని, గొర్ల పెంపకంతో కుటుంబాన్ని పోషించుకుంటూ పీడితుల పక్షపాతిగా కొడుకు చేస్తున్న ప్రజా పోరాటాలకు తల్లిగా తండ్రి బౌతు మల్లయ్య అందించిన ఎర్ర జెండాకు అండగా నిలిచిన నిలువెత్తు నిదర్శనం భాష బోయిన కనకమ్మ అని, ఆమె నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయం అని కొనియా డారు. లాఠీ చార్జీలను, పోలీస్ స్టేషన్లలో నిర్బంధాలను ధైర్యంగా ఎదుర్కొన్న ధీరురాలు భాష బోయిన కనకమ్మ నేటి తరం మహిళలకు, కార్మిక వర్గానికి స్ఫూర్తిదాయకమ న్నారు. పేదరికం దిగువ కులం, నిరక్షరాస్యత ఏది కూడా సామాజిక విప్లవోద్యమానికి అడ్డంకి కాదు అనడానికి కను కవ్వే నిదర్శనమని పేర్కొన్నారు. తండ్రి అందించిన ఎర్ర జెండా నీడలోనే బిడ్డ కనకవ్వ కొనసాగడం,కొడుకు బీరప్ప సాయుధ పోరాటంలో ఎన్కౌంటర్లో అమరుడు కావడం వారి త్యాగాలకు నిదర్శనం అన్నారు. అలాంటి కుటుంబం నుండి భాష బోయిన సంతోష్ విద్యార్థి ఉద్యమ నేతగా నేడు కొనసాగడం వారి విప్లవ వారసత్వానికి నిదర్శనమని, కన కవ్వ మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం సాగిన అంతి మయాత్రలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మను మడు భాష బోయిన సంతోష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, నేదునూరి రాజమౌళి,జక్కు రాజు గౌడ్, ఊట్కూరి రాములు, ఓదెలు, కనకమ్మ కూతుళ్లు, మనుమలు, మనుమరాల్లు,బంధుమిత్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందరివాడు



ప్రజాపక్షం/హనుమకొండటౌన్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ర్ అంబేద్కర్ కొందరివారు కాదని, అందరివారని,ఆయన ఆశ యాలను కొనసాగిస్తామని సూపరిండెంట్ డాక్టర్ పుప్ప లక్ష్మీ నారా యణ, రిటైర్డు డీఎస్పీ దామెర నర్సయ్య, న్యాయవాది దండు మోహన్ అన్నారు. ప్రతినెల రెండవ ఆదివారం డాక్టర్ బిఆర్ అంబే ద్కర్ విగ్రహం పరిరక్షణ సమితి వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బండి అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించే జ్ఞాన మాలాంకరణ కార్యక్ర మంలో భాగంగా ఆదివారం హన్మకొండ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞాన మాలాంకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞాన మాలాంకరణ చేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. డాక్టర్ బి ర్ అంబేద్కర్ రాజ్యాంగంలో ఈ దేశ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించారని గుర్తు చేశారు. కొందరు దేశ ద్రోహులు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కు లను అనుభవిస్తూనే.. అంబేద్కర్ ను ఒక వర్గానికే పరిమితి చేస్తూ మాట్లాడటం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్ర మంలో వివిధ సంఘాల నాయకులు పనికల శ్రీనివాస్, కంకణాల సంతోష్, కదారి కుమార్,దండ్రే శ్రీనివాస్,పోతుల కొమ్మలు, శేషాద్రి నాగులు, మల్లాం రాజ్ కుమార్, పొదుగుల నర్సయ్య, పాత సంపత్, పాడుగుల రవీందర్,నదువల సారంగపాణి, మొగ్గం లింగ మూర్తి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నంగునూరు మండలంలో పులి సంచారం ఆనవాళ్ళు..



ప్రజాపక్షం/సిద్దిపేట:సిద్దిపేట జిల్లాలోని నంగునూర్, ధూళ్మిట్ట, కోహెడ మండలాల సరిహద్దు గ్రామాలో పులి సంచరించినట్లు ఆన వాళ్ళు కనబడటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ధూళ్మిట్ట పరిసర ప్రాంతాలైన భైరాన్పల్లి, లింగాపూర్ తదితర గ్రామాల నుండి నంగునూర్ మండలం ఘనపురంలో లేగ దూడను చంపిన పులి ఆనవాళ్లు పొలంలో పాదముద్రలు గుర్తించి సంబం ధిత ఫారెస్ట్ అధికారులకు తెలపడంతో హుటాహుటిన అక్కడికి చేరు కోని పంచనామా నిర్వహించారు. గ్రామంలోని కల్లెద బాల్రెడ్డి లేగ దూడను పులి కొరికిన ఆనవాళ్ళు అధికారులు గుర్తించారు.అనం తరం సమీప పొలంలో ఉన్న పులి అడుగులను అధికారులు గుర్తించి రైతులందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అదేవి ధంగా పక్కన కోహెడ మండలం ఆరెపల్లి తదితర గ్రామాల్లో సైతం పులి ఆనవాళ్ళు లేగదూడలపై దాడి చేసినట్లు వినబడటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.ఎప్పటికప్పుడు ఫారెస్ట్ అధికా రులు అందుబాటులో ఉండి పులి బారి నుండి కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## పులి సంచారంతో భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు..

అప్రమత్తంగా ఉండాలని సూచించిన ఎస్ఐ బి.సౌజన్య

ప్రజాపక్షం/బెజ్జంకి:కోహెడ మండలంలోని పలు గ్రామాల్లో పులి సంచరిస్తుందని ప్రచారం జోరుగా కొనసాగుతుండని అందువలన మండల ప్రజలు సైతం ముఖ్యంగా గుగ్గిళ్ళ, దేవక్కపల్లి, రేగుల పల్లి,పెరుకబండ, గుండారం గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ బి.సౌజన్య ఆదివారం ఒక ప్రకటనలో తెలి పారు.పంట పొలాల వద్దకు ఒంటరిగా వెళ్ళ కూడదని పశువులను ఇంటివద్దనే కట్టి వేయలని, పిల్లలు, మహిళలు, వృద్ధులు, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## శివాజీ మహారాజ్ విగ్రహా ఏర్పాటుకు విరాళం



**ప్రజాపక్షం/టేక్మాల్ :** టేక్మాల్ మండల పరిధిలోని ఎల్పుగొండ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మాణానికి గాను గ్రామ సర్పంచ్ దాసు ఒక లక్ష రూపాయలు ను విరాళంగా అందజేశారు. గ్రామంలో శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపనతో యువతలో దేశభక్తి, ధైర్యసాహసాలు పెంపొందుతాయని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ విరాళాన్ని అందించిన సర్పంచ్ దాసు ని గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుధాకర్, శివాజీ యూత్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, యూత్ సభ్యులు వెంకటేష్, నాగార్జున గౌడ్, శ్రీకాంత్, ప్రణయ్ గౌడ్ పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయ విరాళ దాతకు సన్మానం



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయానికి ఆదివారం లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన ఏనుగు లత లోహిత్ రెడ్డిలు 1లక్ష 5 వేల రూపాయలను విరాళంగా అందించారు. వీరిని గౌడ కులస్తులు శాలువాతో సన్మానించారు. అలాగే ఆలయానికి విరాళంగా సహకరించిన ఏనుగులత లోహిత్ రెడ్డి, నిహిత్ రెడ్డి శివాని రెడ్డి,లకు అమ్మవారి అనుగ్రహం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి లక్ష్మి అంజా గౌడ్, గౌడ కులస్తులు బజార్ సిద్ధ గౌడ్, జీడి చిన్న అంజాగౌడ్, బజార్ బాల గౌడ్, రాజేందర్ గౌడ్, జీడి చంద్రకాంత్ గౌడ్, వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, బజార్ రంజిత్ గౌడ్, జీడి రాజు గౌడ్, ప్రణయ గౌడ్, విగ్నేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో ఎల్ఇడి బల్బులు ఏర్పాటు

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో ఏడవ వార్డు మెంబర్ మహమ్మద్ రహీం గ్రామపంచాయతీ ఏడవ వార్డు లో తన సొంత ఖర్చులతో ఎల్ఇడి 10 బలుపులను తెప్పించి ఈరోజు వాటిని స్తంభాలకు బిగించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలోని ఏడవ వార్డులో రాత్రివేళలో ప్రస్తుతం ఉన్న వెలుతురు సరిపోకపోవడంతో పెద్దవి ఎల్ఈడి బల్బులు తీసుకురావడం జరిగిందని వాటిని ఈరోజు స్తంభాలకు బిగించి గ్రామానికి వెలుతురు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ రహీం తోపాటు గ్రామ కరోబార్ ఎల్లారెడ్డి విలేజ్ హెల్పర్ నర్సింలు గ్రామస్తులు సలీం, భూమలింగం, తదితరులు పాల్గొన్నారు.

# జనం బిఆర్ఎస్ ప్రభుత్వమే కోరుతున్నారు

### మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి



**ప్రజాపక్షం మెదక్ :** కేసీఆర్ సారథ్యంలోని బిఆర్ఎస్ ప్రభుత్వమే మళ్లీ రావాలని జనం కోరుకుంటున్నారని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మెదక్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 18,17,16,19 వార్డులలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు శంకర్, బట్టి లలిత జగపతి, రాజశేఖర్, గొల్ల బొయిన సునీల్‌లకు మద్దతుగా మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనతో విసుగెత్తిన జనం సారూ కారు సర్కారే మళ్లీ రావాలని కోరుకుంటున్నారన్నారు. కెసిఆర్ ఉన్నప్పుడే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశారని, బిఆర్ఎస్‌ను ఓడించి తప్పు చేశామని జనం భావిస్తున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మెదక్ మన్సిపాలిటీని అభివృద్ధి చేశానని వివరించారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును గ్రహించి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించేందుకు జనం సిద్ధంగా ఉన్నారన్నారు.

**9వ వార్డులో మాజీ ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం**

రామాయంపేట మున్సిపల్ 9వ వార్డులో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని 6 గ్యారంటీలు, 420 హామీలు అమలులో కాంగ్రెస్ విఫలమైందన్నారు. ప్రచారంలో బసన్నపల్లి మల్లేశంకు ప్రజలు బ్రహ్మరథం పడుతుండడంతో విజయం ఖాయమైందని దీమా వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజల మధ్య ఉండే జర్నలిస్ట్ మల్లేశంను బారీ మెజారిటితో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని 12వ వార్డులో పుట్టి విజయలక్ష్మి కి మద్దతుగా ప్రచారం చేసి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఈకార్యక్రమంలో పార్టీ అభ్యర్థులు బసన్నపల్లి మల్లేశం, పుట్టి విజయలక్ష్మి తో పాటు బసన్నపల్లి రాజుయాదవ్, భూమ మల్లేశం, పోచమ్మల ఐలయ్య, శ్రీనివాస్, సుబాష్‌రాథోడ్, ఉమా మహేశ్వర్, సుదాకర్‌రెడ్డితో పాటు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ప్రచారంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, వార్డ్ ఇన్చార్జులు, పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి గెలిపిస్తే...ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా

### 20వ వార్డు అభ్యర్థి అత్తెల్లి శ్రీనివాస్ గుప్త



**ప్రజాపక్షం / గజ్వేల్ :** గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు నుండి పోటీ చేస్తున్న తనను మరోసారి ఆదరించి ఆశీర్వదించాలని స్వాతంత్ర్య అభ్యర్థి అత్తెల్లి శ్రీనివాస్ గుప్త పేర్కొన్నారు. ఆదివారం 20వ వార్డులో ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదలు, యువత, మైనార్టీలు, మహిళల నుండి మంచి స్పందన వస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా గతంలో పనిచేసిన అనుభవం ఉండడంతో వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దడంతో పాటు తాగునీరు, విద్యుత్, వైద్యం, అంతర్గత రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వం అమలు చేసే ప్రజా సంక్షేమ పథకాలను పేదలకు చేర్చి వారిని ఆర్థికంగా తీర్చిదిద్దడమే తన ముందున్న లక్ష్యమని చెప్పారు. పేద వర్గాలతో కూడిన తన వార్డులో కులాలు, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరి చేయిస్తానని అన్నారు. అయితే గతంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో మంచి గుర్తింపు పొందగా, మరోసారి గెలిపిస్తే అదే స్ఫూర్తితో అన్ని వర్గాలకు అందుబాటులో ఉండి నిస్వార్థంగా సేవలందిస్తానని వివరించారు.

# కౌడిపల్లిలో ఘనంగా శివ స్వాముల జ్యోతిర్ముడి మహోత్సవం



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** శ్రీ అభయ రామాలయ శివ సన్నిధానంలో శివ స్వాములు గురుస్వామి వనం మనోహర్ గౌడ్ సారథ్యంలో 41 రోజుల దీక్ష మాలాధారణ తీసుకొని శివనామ స్మరణతో ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ఆదివారం నాడు శ్రీశైల మల్లికార్జున జ్యోతి స్వరూపలికి జ్యోతిర్మడిని కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా వేడుకలు నిర్వహించారు. శివ స్వాములు భక్తిశ్రద్ధలతో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారికి జ్యోతిర్ముడిలో పంచామృతాలు అభిషేకానికి చేయుటకు తోపాడు స్వామివారికి మహ నైవేద్యం సమర్పించడానికి బియ్యం దక్షిణ కొబ్బరికాయలతో జ్యోతిర్ముడిని తలపై ధరించి శివ నామ స్మరణతో శ్రీశైలానికి బయలుదేరారు. ఇట్టి కార్యక్రమం కౌడిపల్లి కేతకి భ్రమరాంబ ఆలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. బంధుమిత్రులతో పాటు భక్తులు ఆలయానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. మెదక్ సర్పంచ్ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు మండల అధ్యక్షులు గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్, జ్యోతిర్మడి కార్యక్రమానికి హాజరై శివ స్వాములతో ఆశీర్వాదాన్ని పొందారు. జ్యోతిర్ముడి కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు శివ స్వాములకు ఆర్ఎంపి వైద్యులు దుర్గేష్ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు శ్రీ అభయ రామాలయ సన్నిధాన శివ, డాక్టర్ సత్యం, శివ, టిఆర్ఎస్ నాయకులు పూల నవీన్, కౌడిపల్లి వార్డు సభ్యులు బర్ల మహేష్, సందీప్ కుమార్, దేవులపల్లి గ్రామ ఉప సర్పంచ్ మంగళపర్తి శ్రీకాంత్, మహమ్మద్ నగర్ సొసైటీ సీఈవో దుర్గయ్య గౌడ్, ఆర్ఎంపి డాక్టర్ శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్, కౌడిపల్లి ఏరియా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు కొన్న మనోహర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అశోక్ గుప్తా, నాయకులు నాన్డల భిక్షపతి గుప్తా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీవాణి అశోక్ గుప్తాకు మద్దతుగా ర్యాలీ

**ప్రజాపక్షం/రామాయంపేట :** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 10వ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎనిశెట్టి శ్రీవాణి అశోక్‌గుప్తాకు మద్దతుగా ఆదివారం ప్రజలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. శ్రీవాణి పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా తిరుగుతూ మహిళలకు బొట్టు పెట్టి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు చెయ్యి గుర్తుపై ఓటు వేసి బారీ మెజారిటితో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. శ్రీవాణికి మద్దతుగా ఆర్యవైశ్యులు సైతం పెద్ద సంఖ్యలో తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు సిద్దరాములు, లింగం, యాదగిరి, స్వామి, స్వామి, మహిళా నేత శైలజతో పాటు మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## వాలీబాల్ క్రీడాకారుల ఎంపిక

**ప్రజాపక్షం/శివ్వంపేట :** తెలంగాణ 8వ అంతర్‌జిల్లా వాలీబాల్ పోటీలకు ఉమ్మడి మెదక్ జిల్లా వాలీబాల్ యూత్ అండర్ 21 బాలుర, బాలికల జట్టు ఎంపికలు ఈ నెల 14న శనివారం సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల ప్రాథమిక పాఠశాల క్రీడా మైదానంలో ఎంపికలు నిర్వహిస్తున్నట్టు ఉమ్మడి మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఆయిత పరంజ్యోతి, ఆర్.వెంకటేవ్వర్లు, పాల సాయిరాం, ప్రధాన కార్యదర్శిలు కె.రవీందర్, ఏ.కృష్ణ, కె.రవీందర్ రెడ్డి, ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో జరగబోయే అంతర్‌జిల్లాల పోటీలలో పాల్గొనేందుకు ఈ ఎంపికలకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు 1జనవరి 2005 తరువాత జన్మించిన వారై ఉండాలని, క్రీడాకారులు జన్మధృవపత్రాలు, ఆధార్‌కార్డు, ఒరిజినల్ బోనోఫైడ్, 10వ తరగతి మెమో ఒక సెట్ జిరాక్స్‌తో ఉదయం 10గంటలకు క్రీడా మైదానంలో హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు మొబైల్ నంబర్స్ 9603431003, 9849109338, 8008384850 నంబర్లకు కాల్ చేయాలని సూచించారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న బిఆర్ఎస్ అభ్యర్థి



**ప్రజాపక్షం/రామాయంపేట :** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ 5వ వార్డు అభ్యర్థి చౌదరి చరిత దూసుకుపోతున్నారు. ఆదివారం వార్డు ప్రజలతో కలిసి ఇంటింటా తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. మా నాన్న చౌదరి సుప్రబాత్‌రావు చేసిన సేవలే తన గెలుపుకు నాంది పలుకుతున్నాయని అన్నారు. ప్రచారంలో చరితకు ప్రజలు బ్రహ్మరథం పడుతుండడంతో కారు గెలుపు ఖాయమనే సంకేతాలు వస్తున్నాయి. కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్న చరిత వార్డు ప్రజలకు ఎన్నికల మెనిఫెస్టోను విడుదల చేశారు. వార్డులో మల్లన్న కమాన్, రైతు బజార్, శ్రీనగర్‌కాలనీ, యూనియన్ బ్యాంకు పరిసరాల్లో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి వార్డు ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తానన్నారు. సిసి రోడ్లు, మురికికాల్వలు, ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలు, అర్హత గల ప్రతి ఒక్కరికి పెన్షన్, తెల్ల రేషన్‌కార్డులు అందేలా కృషి చేస్తానన్నారు. ప్రతి గల్లీలో వీది దీపాల ఏర్పాటుతో పాటు రోజువారి చెత్త సేకరణలో వంద శాతం పరిశుభ్రమైన వార్డుగా నిలుపుతామన్నారు. వర్షాకాల సమయంలో వాటర్ లాగింగ్ లేకుండా ప్రత్యేక ప్రణాళిక అమలు చేసి వరద ముప్పు నుండి 5వ వార్డును కాపాడుతానన్నారు. ప్రతి నెల వార్డు సమస్యలపై ప్రజాదర్బార్ నిర్వహిస్తానన్నారు. ఇచ్చిన హామీలను ఏడాది కాలంలో నెరవేర్చకుంటే కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. అభివృద్ధికి పట్టం కట్టాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## పూలే విగ్రహం ధ్వంసానికి యత్నించిన దుండగులను అరెస్టు చేయాలి

### డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** తొలి తరం సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహన్ని ధ్వంసం చేయడానికి ప్రయత్నించిన దుండగులను తక్షణమే అరెస్టు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ లో మహాత్మా జ్యోతి రావుపూలే విగ్రహన్ని మతోన్మాద శక్తులు దాడి చేసి కాళ్ళతో తన్ని అవమానించడం సిగ్గు చేటన్నారు. చత్రపతి శివాజ్ హరాజ్ చరిత్ర ను సమాజానికి చాటిన మహనీయుడు మహత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. తన బార్య సావిత్రి బాయి పూలేకు చదువు నేర్పి టిచర్ గా మార్చి ఆమె దగవాతా మహిళకు చదువు నేర్పించిన మహనేత విగ్రహం ధ్వంసం చేయడానికి ప్రయత్నించిన వారు ముఖ్య పూలే చరిత్ర ను తెలుసు కొవాలన్నారు. ప్రభుత్వం దుండగుల పై రాజద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని శంకర్ డిమాండ్ చేశారు.

# వేములవాడ మున్సిపల్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్

**ప్రజాపక్షం/వేములవాడ:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ఆదివారం వేములవాడ మున్సిపల్ పరిధిలో జిల్లా పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏస్పీ మాట్లాడుతూ ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం స్వేచ్ఛాయుతగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే



విధంగా ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పక పాటించాలని, ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వేములవాడ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పటిష్ట పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే విధంగా అక్రమ మద్యం, డబ్బు, ఇతర వస్తువులు రవాణా చేస్తే పోలీస్ వారికి సమాచారం అందించాలన్నారు. ఫ్లాగ్ మార్చ్ లో టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఆర్.ఐ సురేష్,ఎస్.ఐలు రామ్మోహన్, రాజు,శ్రావణ్ యాదవ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుంగ్ ఫు సెల్ఫ్ డిఫెన్స్ పోటీలో కెజిబివి బాలికలు గోల్డ్ మెడల్

**ప్రజాపక్షం/గొల్లపల్లి:** ఆల్ స్టైల్ కుంగ్ ఫు యూనిట్ ఆఫ్ తెలంగాణ మాస్టర్స్ ఆధ్వర్యంలో సోమగూడెం గ్రామం బెల్లంపల్లి మండలం మంచిర్యాల జిల్లా లో జరిగింది.ఈ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫు అండ్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో ఉన్న, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, నుండి 14 మంది బాలికలకు ఆరవ రాష్ట్ర స్థాయి బాలికల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. గోల్డ్ మెడల్ సాధించిన వీరిని తల్లిదండ్రులు ఉపాధ్యాయురాలు మాస్టర్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాస్టర్ మాటేటి తిరుపతి, పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ. కుంఫు కరేటే విద్య నేర్చుకోవడం వల్ల విద్యార్థులు మానసికంగా శరీరకంగా ఆత్మస్థైర్యం కోల్పోకుండా మనోధైర్యంగా ఉంటారని. బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిటి మాస్టర్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారిని రజిత ఆధ్వర్యంలో ఆదివారం సమాచార హక్కు చట్టం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఏ సలీం ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సహ చట్టం పై అవగాహన కల్పిస్తూ మాట్లాడారు. పౌరులు ప్రభుత్వ సంస్థల నుండి సమాచారాన్ని అధికారికంగా తీసుకోవడానికి ఇది ఒక సాధనమని అన్నారు. ఈ కార్యక్రమంలో సహ చట్టం జోనల్ సెక్రటరీ పరంకుశం నరసయ్య, జిల్లా సెక్రెటరీ సామల్ల గంగాధర్, యు భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, పాల్గొన్నారు.

## గుండంపల్లిలో మల్లన్న జాతర వేడుకలు

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండలంలోని గుండంపల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఆదివారం జరిగింది. కాగా ఈ వేడుకల్లో కాంగ్రెస్ నాయకుడు కృష్ణారావు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో చేపట్టిన మహిళ సంఘ భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ డప్పుల పద్మ నరసయ్య, ఏఎంసీ చైర్మన్ పుష్పలత భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నారాయణరెడ్డి ఉపసర్పంచ్ గంగాధర్, భూపెల్లి దేవయ్య మామిడి లక్ష్మి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి, నాయకులు అంజయ్య, మల్లయ్య, కిరణ్, కొమురయ్య, ఆనంద్, సోమయ్య, గంగాధర్, తదితరులు ఉన్నారు.

## అధికారం లేని కెటిఆర్ సిరిసిల్లను ఎలా అభివృద్ధి చేస్తావ్?

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** పది సంవత్సరాలు అధికారంలో ఉండి అభివృద్ధి చేయలేనోడు ఇప్పుడు రాష్ట్రంలో, కేంద్రంలో అధికారం లేని కేటీఆర్ సిరిసిల్లను ఎలా అభివృద్ధి చేస్తావో చెప్పాలని బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ప్రశ్నించారు. ఆదివారం బిజెపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు.



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇప్పటివరకు ఎన్ని నిద్రలు తీశాడో,లేదో కానీ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా గత మూడు రోజుల నుండి సిరిసిల్లలో ఉంటూ వార్డ్ వార్డ్ తిరుగుతూ నన్ను ఒక ఎమ్మెల్యే గా కాకుండా ఒక వార్డ్ సభ్యునిగా అడుగుతున్నానని అనుకొని బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని, గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని ప్రజలను మరోసారి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యేకు ఎలాంటి నిధులు ఉండవని, రాష్ట్రంలో కూడా మీ ప్రభుత్వం లేదని ఏ విధంగా అభివృద్ధి చేస్తావన్నారు. సర్పంచ్ ఎన్నికలలో పలుచోట్ల చేజారి పోయాయని అదేవిధంగా సిరిసిల్ల మున్సిపల్ చేజారితే ఇక్కడి నుండి పలాయనం చిత్తగించాల్సి వస్తుందని గత నాలుగైదు రోజుల నుండి ఇక్కడుంటూ ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తూ గెలవాలని ప్రయత్నం చేస్తున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాల నుండి రూపాయి పనిచేయలేదని అన్నారు.ఈనెల 11 వ తారీకున జరిగే ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే సిరిసిల్ల మున్సిపాలిటీని అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఎన్నికల ఇంచార్జ్ నటరాజ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో ఘనంగా ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్–2026

**ప్రజాపక్షం/ వేములవాడ టౌన్:** నేటి సమాజంలో ఆత్మరక్షణ ప్రతి ఒక్కరికీ అత్యవసరమైందని, ముఖ్యంగా విద్యార్థులు కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ద్వారా ధైర్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని ప్రముఖులు పేర్కొన్నారు. కరాటే కేవలం పోరాట విద్య మాత్రమే కాకుండా శారీరక




దృఢత్వం, మానసిక స్థైర్యం, ఏకాగ్రతను పెంచి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని వారు తెలిపారు. ఓకినవ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో, వేములవాడ బీసీ సాధికారిత సంఘం సహకారంతో వేములవాడ బైపాస్ రోడ్డులోని శ్రీనివాస కళ్యాణ మండపంలో ఉత్తర తెలంగాణ 5 లెవల్ జిల్లాల ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్–2026 పోటీలు వైభవంగా నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్, ప్రధాన కార్యదర్శి మాస్టర్ మన్నన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు ఉత్తర తెలంగాణకు చెందిన 12 జిల్లాల నుంచి పెద్ద ఎత్తున క్రీడాకారులు హాజరయ్యారు. తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ చైర్మన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, "కరాటే విద్య శత్రువుల నుంచి మాత్రమే కాకుండా అనుకోని ప్రమాదాల నుంచి కూడా రక్షిస్తుంది. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కరాటే మాస్టర్స్, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ పోటీలు ఉత్తర తెలంగాణలో క్రీడాస్ఫూర్తిని మరింత పెంచేలా విజయవంతమయ్యాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో శ్రీనివాస్, మెండయ్య, సురభి వేణుగోపాల్, రాజిరెడ్డి, జాలిల్, లింగయ్య, రమేష్ పెద్ద ఎత్తున పిల్లలు తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే కేసులు తప్పవు

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** మున్సిపల్ ఎన్నికలలో ప్రజలు భయభ్రాంతులకు లోను కాకుండా,స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు యంత్రాంగం పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సిరిసిల్ల డిఎస్పీ



నాగేంద్రచారి తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో జరిగేందకు చెక్ పోస్టులు, వీడియో సర్వైలెన్స్ బృందాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఎవరైనా ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసేలా వ్యవహరించినా, డబ్బు, మద్యం లేదా ఇతర ప్రలోభాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సోమవారం 5 గంటలకు ఎన్నికల ప్రచారం ముగుస్తున్న నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని నిక్కచ్చిగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రచార గడువు ముగిసిన తర్వాత ఎటువంటి ర్యాలీలు, సభలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.

## రాష్ట్ర స్థాయి అబాకస్ పరీక్షలో శ్రీవిద్య పాఠశాల విద్యార్థుల విజయం

### జాతీయ స్థాయికి ఎంపికైన హేమన్

**ప్రజాపక్షం/పాపన్నపేట:** రాష్ట్ర స్థాయి అబాకస్ పరీక్షలో పాపన్నపేట శ్రీ విద్య స్కూల్ విద్యార్థి టి.హేమన్ ద్వితీయ ర్యాంక్ సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలు ఆదివారం నిర్వహించారు. ఇందులో వివిధ జిల్లాలకు చెందిన 580 పాఠశాల నుండి 806 మంది విద్యార్థులు పోటీ పరీక్షలో పాల్గొన్నారు. శ్రీ విద్యపాఠశాల నుండి ఐదు కేటగిరీలలో విద్యార్థులు పాల్గొని పరీక్షలు రాయగా స్టార్ జూనియర్ లెవెల్ వన్ లో హేమన్ ద్వితీయ ర్యాంక్ సాధించగా, హార్దిక్ రామ్ ఫోర్త్ ర్యాంక్ సాధించారు. జూనియర్ క్యాటగిరి వన్ లో ఆర్.శ్రీజ తృతీయ ర్యాంక్ సాధించిగా, జూనియర్ కేటగిరి లెవెల్ 2 లో షీజా తనహి తృతీయ ర్యాంక్ సాధించింది. రాష్ట్ర స్థాయి లో జరిగిన పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా, కరస్పాండెంట్ నీరలాక్షప్ప, సుమన్, ఉపాధ్యాయురాలు దుర్గ, ప్రియాంక, స్రవంతి, వనజ, పల్లవి, వసుంధర, నిర్మల, అపూర్వ, కృష్ణవేణిలు అభినందించారు.

## పోలింగ్ కోసం సర్వం సిద్ధం చేయండి

**ప్రజాపక్షం/ధర్మపురి :** ఈనెల 11న రాష్ట్రంలో జరిగే రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల కోసం సర్వం సిద్ధం చేయాలని జగిత్యాల జిల్లా అదనపు (స్థానిక సంస్థల) కలెక్టర్ బి.రాజగౌడ్ అధికారులను ఆదేశించారు.ఆదివారం ధర్మపురి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా కార్యాలయంలో పోలింగ్ సామాగ్రిని తనిఖీ చేశారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలతోపాటు రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కౌంటర్లలో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఈనెల 9 వరకు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ మామిల్ల శ్రీనివాసరావు ఎన్నికల అధికారులు ఉన్నారు.

## చత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణ కమిటీ ఏర్పాటు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** భరత జాతి ముద్దుబిడ్డ ..వీరత్వం పరాక్రమానికి ప్రతీకగా భావించే చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని అగ్గిమల్ల గ్రామంలో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మాణం కోసం ,ఉపాధ్యక్షులు సట్ట నందయ్య ,క్యాషియర్ బండి రవి ,సెక్రెటరీ మారం హరీష్ ,సలహాదారుడిగా కొక్కు సురేష్, సంయుక్త కార్యదర్శిగా కత్తి మహేష్ , సహాయక కార్యదర్శిగా ,బండి మల్లేష్ లను కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంకణాల వసంత లక్ష్మ ణ్ , ఉప సర్పంచ్ తడవేణి నరేష్ ,వార్డు సభ్యులు కుల సంఘాల పెద్దలు యూత్ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో బైపాస్ రోడ్డుకు మరమ్మతులు

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** మండల కేంద్రంలోని వడ్డెర కాలాని వివిరావుపేట వెళ్లే రోడ్డు మార్గం గుంతల మయం కావడంతో ఆదివారం తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టారు. గుంతలు కావడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని దృష్టిలో ఉంచుకొని సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మ ణ్, ఉపసర్పంచ్ గడ్డం సోమారెడ్డి, కిసాన్ జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డి, బిజెపి మండల శాఖ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ రాజన్న, పంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా ముక్తేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని లక్ష్మీ పూర్ గ్రామంలో శ్రీ శుభానంద మాత సమేత శ్రీ ముక్తేశ్వర స్వామి అష్టమ (ఎనిమిది)వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారి ఆలయంలో మాఘ బహుళ సప్తమి పురస్కరించు అని పురస్కరించుకొని శివ కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు.